# PRTU AP
## ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ఆంధ్రప్రదేశ్
### అమరావతి

తేది: -10-2016

గౌ॥ శ్రీ ______________________________

______________________________ ద్వారా సమర్పితము

అయ్యా !

**విషయము:** తేది. 1-9-2004 తరువాత నియమితులైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పింఛను విధానమును పునరుద్ధరించుటకు విజ్ఞప్తి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు తేది. 19-2004 నుండి నూతన పింఛను విధానము (కాంట్రిబ్యూటరీ పింఛను విధానము CPS) వర్తించుచున్నది. ఈ విధానములో ఉద్యోగ విరమణ చెందిన, మరణించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు గ్రాట్యుటీ, పింఛను, కుటుంబ పింఛను వంటి ఉద్యోగ విరమణ లాభాలు రాక ఆర్థిక అభద్రతకు గురి అగుచున్నారు.

రాష్ట్రంలో సుమారు 1,50,000 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు నూతన పింఛను విధానము అమలులో ఉన్నదనే విషయమును మీ దృష్టికి తీసుకువస్తున్నాము. లక్షలాది మంది వేతన జీవుల కుటుంబ ఆర్థిక వ్యవస్థకు, భద్రతను, భవిష్యత్తును నిర్వీర్యపరిచే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానము రద్దు పరుచు దిశగా, వీరికి కేంద్ర ప్రభుత్వ CPS ఉద్యోగులకు ఇచ్చినట్లుగా గ్రాట్యుటీపై తక్షణం ఉత్తర్వులు ఇవ్వాలి. వీరికి ప్రత్యేక జీవిత భీమా పథకమును ప్రవేశపెట్టాలి.

రాష్ట్రంలోని మంత్రులు, శాసనసభ సభ్యులు, మంత్రివర్గ సమావేశములలో, శాసనసభ సమావేశములలో, శాసనమండలి సమావేశములలో ఈ సమస్యపై ముఖ్యమంత్రి వర్యులకు, ప్రభుత్వానికి తమ వాణి ద్వారా విజ్ఞప్తి చేయవలసిందిగా కోరుచున్నాము.

నూతన పెన్షన్ విధానము వద్దు – పాత పెన్షన్ విధానము ముద్దు

లోప భూయిష్టమైన నూతన పింఛను విధానములోని ఇబ్బందికర అంశాలపై వివరణ ఇచ్చుటకు PRTU శాసనమండలి సభ్యులకు, నాయకులకు అవకాశము ఇవ్వ విన్నపము

**ధన్యవాదములతో**

ఇట్లు
భవదీయులు
ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ ఆం.ప్ర.

______________________________

______________________________

**ఎం. కమలాకర్‌రావు**
రాష్ట్ర అధ్యక్షులు

**కె. శ్రీనివాసరాజు**
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి